# చిగురించిన మోడు

బాణగిరి వసుంధర

‘‘లక్ష్మీ! జాగ్రత్త - ఇదిగో ఇక్కడ ముళ్ళపొద వుంది. చూసి కాలు పెట్టు -’’

‘‘అలాగే - మీరూ జాగ్రత్త. గట్టిగా కాలు పెట్టండి. అంతా జారుడుగా వుంది’’

‘‘నాకేం ఫరవాలేదు. ఇదిగో ఇక్కడ ఈ పెద్ద బండ రాయి ఎక్కాలి. నా చెయ్యి పట్టుకో, జాగ్రత్త సుమా - నీ భుజంపై బరువు నాకివ్వు. ఇవ్వు మరి’’.

‘‘వద్దండీ మీరు కూడా బరువు మోస్తున్నారు కదా!’’


‘‘సరే అయితే - నా చెయ్యి అందుకో. గట్టిగా కాలు మోపు. లేకుంటే పట్టుండదు’’.

‘‘అమ్మయ్య ఈ గుండు ఎక్కేశాము. ఎంతదాకా వచ్చామండీ?’’

‘‘చాలా తక్కువ దూరమే సుమా! చూడు అటు - ఆ శిఖరాలు ఎంత ఎత్తుగా వున్నాయో! అంత దూరం నడవాలి మరి!’’

‘‘అమ్మో ఇప్పుడే చాలా ఆయాసంగా వుందండి’’.

‘‘ఫరవాలేదు లక్ష్మీ మెల్లగా నడుద్దాం. నా మాట విని నీ భుజంపై బరువు కూడా నాకివ్వు’’.



‘వద్దండీ నేను మీ చెయ్యి ఆసరాతో నడుస్తాలెండి’’.

అట్లా అధిరోహిస్తూనే వున్నారు లక్ష్మీమాధవులు. ఇద్దరికీ బాగా ఆయాసంగా వుంది. కాళ్ళు పీకుతున్నాయి. బరువుకు భుజాలు లాగుతున్నాయి. మాటిమాటికి శిఖరంవైపు చూస్తున్నారు.

‘‘అమ్మయ్య. సగం ఎక్కేశామండీ’’ కాస్త నిలిచి ఊపిరి పీల్చుకుంది లక్ష్మి.

‘‘అవును సుమా. మిగతా ఈ సగం ఎక్కడమే చాలా కష్టం’’.

‘‘కాస్త రెస్ట్ తీసుకొని ఎక్కుదామండి’’.

‘‘వెనకబడిపోతాం లక్ష్మీ నడుద్దాం పద’’.

‘‘సరే. పదండి’’. చాలా స్టీప్‌గా వుంది. కళ్ళు తిరుగుతున్నాయి లక్ష్మికి.

‘‘మాధవ్ ఇక నేను నడవలేను’’.

‘‘తప్పదు లక్ష్మీ! నడవాలి. దగ్గరకు వచ్చేశాం. మూడువంతులు వచ్చేశాం. ఒక పావు భాగం మాత్రం మిగిలింది లక్ష్మి. కొంచెం ఓపిక తెచ్చుకో. పద నా చెయ్యి వదలొద్దు’’.

‘‘మాధవ్’’ గట్టిగా కేక పెట్టింది లక్ష్మి శిఖరంవేపే చూస్తూ నడుస్తున్న మాధవ్‌ను చూసి. ‘‘మీముందు ఎంత గ్యాప్ వుందో చూసుకోండి. పడిపోతే ఇక అగాధంలోకే!

‘‘ఔను లక్ష్మీ! నేను గమనించలేదు. ఉండు మెల్లగా నేను ముందు దాటుతాను.’’

‘‘జాగ్రత్త మాధవ్’’

‘‘ఇదిగో నా చెయ్యి అందుకో. మెల్లగా దాటు లక్ష్మీ. భయపడవద్దు. అమ్మయ్య - దాటేశావా?’’

ఒకరి గుండె చప్పుడు మరొకరికి వినిపిస్తోంది.

‘‘ఇదిగో శిఖరాగ్రం! ఎక్కేశాం! సంతోషంగా నవ్వింది లక్ష్మి.

‘‘హుర్రే!! లక్ష్మీ చేరేశాం గమ్యం!!’’

బరువుల్ని దింపేశారిద్దరూ.

ఆనందజోల - నవ్వుల హేల!

సంతోష సంద్రంలో ఓలలాడారిద్దరూ. చుట్టూ పరికించి చూసింది లక్ష్మి.



‘‘మాధవ్ పిల్లలేరీ? కనిపించరేం?’’ కంగారుగా అడిగింది లక్ష్మి.

‘‘అవును లక్ష్మీ! నేను గమనించలేదు. ఆ అదిగో అటు చూడు. రెక్కలొచ్చిన పక్షుల్లా ఎగిరిపోతున్నారు’’.

‘‘మనల్ని ఇక్కడే వదిలేశా మాధవ్?!’’ ఏడుస్తోంది లక్ష్మి.

‘‘ఔను లక్ష్మీ - బాధపడకు. లోకంలో అది సహజం.’’

‘‘మాధవ్!’’ గట్టిగా కేకపెట్టింది లక్ష్మి. ‘‘మనం శిఖరాగ్రాన లేము. ఇదేమిటి - మామూలు నేలపై. మాధవ్ - మాధవ్’’ - మనసంతా నిరాశ,

నిస్పృహ, దుఃఖం ఆవరించగా గట్టిగా పిలుస్తోంది లక్ష్మి. అంతలో మెలకువ వచ్చింది లక్ష్మికి.

మాధవ్‌వైపు చూసింది. మంచి నిద్రలో వున్నాడు. మనసంతా దిగులుగా వుంది. తెల్లవారుజామున ఇట్లా కలవచ్చిందేమిటీ? అనుకుంటూ అట్లాగే కూర్చుండిపోయింది.

'''పోనీ సైక్రియాటిస్ట్‌కి రాసి కనుక్కుంటే? - లాభంలేదు ఇది గడచిపోయిన కల. భూతకాలాన్ని తెలుసుకొని చేసేదేమిటి?'' అనుకుంటూ అట్లాగే కూర్చుండిపోయింది. గతం మెదిలింది మనసులో ..........

''మాధవ్! వరుణ్‌ను, వినీలను సెయింట్ జోసఫ్ స్కూల్లో వేద్దాం. అది మంచి స్టాండర్డ్ స్కూల్ కదా!''

''నిజమే లక్ష్మి. కానీ మనకా ఎకనామికల్ స్టాండర్డ్ లేదుకదా''.


ఆమె కళ్ళనిండా నీళ్ళు. ఆనాడు తను కాలేజీ చదువులు చదవలేకపోయినందుకు ఎంతగా ఏడ్చిందో అంతగాను వర్షిస్తున్నాయి ఆమె కళ్ళిప్పుడు.

''నో, లక్ష్మి ఏడ్వద్దు. నీవన్నది నిజమే సుమా! ఈ పోటీ ప్రపంచంలో మన పిల్లలు నెగ్గాలంటే మంచి ఫౌండేషన్ వుండాలి. నేను మా కంపెనీలో లోనుకు అప్లై చేస్తానులే. ఆ స్కూల్లోనే చేరుద్దాం పిల్లలిద్దర్నీ. ఈరోజే వెళ్ళి అప్లికేషన్ తీసుకొనిరా నీవు. మరి నేను ఆఫీసుకు వెళ్ళిరానా?'' అంటూ భార్య అందించిన టిఫిన్ బాక్స్ అందుకుని బస్టాండ్‌కు బయలుదేరాడు మాధవ్. అతను ఒక ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు.

రోజులు నెలల్లోకి, నెలలు సంవత్సరాలుగా మారుతున్నాయి. పిల్లల చదువుల బరువును భర్తతో తనూ పంచుకునేందుకు ప్రైవేట్‌గా చదివిన డిగ్రీ పనికివచ్చింది లక్ష్మికి. స్కూల్లో టీచర్‌గా చేరింది. ఇంటిదగ్గర ట్యూషన్స్ చెబుతోంది. తన పిల్లల చదువుపై శ్రద్ధ చూపిస్తోంది. ఇదే లోకమైపోయిందామెకు. మాధవ్ ఓవర్‌టైం వర్క్ చేస్తున్నాడు. ఖర్చులు బాగా తగ్గించుకున్నారిద్దరూ. పిల్లల చదువులతోపాటు మిగతా అన్ని హంగులూ పెరిగాయి. గమ్యం చేర్చడానికి లక్ష్మి మాధవ్‌లు, గమ్యం చేరడానికి వరుణ్, వినీలలు స్ట్రగుల్ చేస్తున్నారు. కాలం శరవేగంగా గడిచిపోయింది. వరుణ్ ఇంజనీర్‌గా మారిపోయాడు. వినీల మెడిసిన్ చేసింది. వరుణ్ తన ప్రేమించిన అమ్మాయి అరుణను పెళ్ళి చేసుకున్నాడు. ఆమె కూడా ఇంజనీరే. కలవారింటి అమ్మాయి. ఇద్దరికీ జాబ్ వచ్చింది అమెరికాలో. వెళ్ళిపోయారిద్దరూ. వినీల పెళ్ళి కూడా ఒక డాక్టరుతో జరిపించారు లక్ష్మి మాధవ్‌లు. వినీల భర్త శ్రీకర్‌తో కలిసి లండన్ వెళ్ళిపోయింది. ఆనందహేలతో ఆదమరిచారు లక్ష్మిమాధవ్‌లు. అలా కాలం గడుస్తోంది. ఒక రోజు....

''మమ్మీ! డాక్యుమెంట్స్ పంపుతున్నాను. నీవు, డాడీ వీసాకు వెళ్ళి రండి. వీసా వచ్చిన వెంటనే అమెరికాకు బయలుదేరండి. ఎట్లాగు డిసెంబర్‌లో మాకు సెలవులు వుంటాయి. సరదాగా గడపొచ్చు'' వరుణ్ ఫోన్ చేశాడు. వీసా రావడం, విమానాలు మారుతూ అమెరికా గడ్డపై కాలుమోపడం - అంతా కలలాగా వుంది లక్ష్మిమాధవులకు. పచ్చని లాన్లు, పలువన్నెల పూలమొక్కలు, వాటి మధ్యలో అందమైన పొందికైన ఇల్లు. కొడుకు, కోడలుకు చెరొక కారు, మెత్తని సోఫాలు, గదులలో కార్పెట్స్ - వైకుంఠాన్ని తలపిస్తూ విష్ణుమాయలా వుంది. ఇంకా తేరుకోక ముందే ఆరోజు - ''మమ్మీ ఈరోజు సాయంత్రం మన ప్రాజెక్ట్ మేనేజరు జేమ్స్ ఇంటికి వెళ్తున్నాం డిన్నర్‌కు మనం. మేము షాపింగ్ నుండి వచ్చేసరికి నీవు, డాడి రడీగా వుండండి. అంతా కలసి వెళ్దాం'' అన్నాడు వరుణ్. 'బై'చెప్తూ కారులో వెళ్ళిపోయారు కొడుకు, కోడలు. ఆ సాయంత్రం జేమ్స్ ఇంటికి వెళ్ళారు నలుగురు కారులో. చాలామంది వచ్చారు గెస్టులు. క్రిస్‌మస్ పార్టీ సీజన్ మరి! అంతా అమెరికన్ ఇంగ్లీషులో మాట్లాడుకుంటున్నారు. కాస్త జంకుగానే వుంది లక్ష్మికి 'మై మమ్', 'మై డాడ్' అందరికీ పరిచయం చేస్తున్నాడు వరుణ్ తల్లిని, తండ్రిని. 'హౌడుయుడు' పలుకరిస్తూ షేక్‌హ్యాండ్స్ ఇస్తున్నారు వాళ్ళంతా. లక్ష్మి మాత్రం బిడియంగా నమస్కారం చేసింది. మొహమాటస్తుడయిన మాధవ్ కూడా ఎక్కువగా మింగిల్ కాలేకపోయాడు ఆ సొసైటీలో. పిజ్జా, బర్గర్స్, డ్రింక్స్ అంతగా నచ్చలేదాయనకు. లక్ష్మికి కూడా కంఫర్టబుల్‌గా లేదు. అరుణ మాత్రం ఇవేవీ పట్టించుకోలేదు. అందరితో మాట్లాడుతూ, నవ్వుతూ పార్టీ ఎంజాయ్ చేస్తోంది. వరుణ్ మాత్రం పేరెంట్స్ అవస్థను గమనించాడు. 'కంపెనీ ఇద్దాము వాళ్ళకని' అటువైపు వెళ్తూంటే అరుణ వచ్చి భర్తను లాక్కెళ్ళింది. తన అత్తమామలు సివిలైజ్డ్‌గా బిహేవ్ చేయలేదని చులకన భావం ఏర్పడింది రిచ్ ఫ్యామిలీ నుండి వచ్చిన అరుణకు.

అలా ఒక వారం గడిచింది. కార్లో సిటీ అంతా చూపిస్తున్నారు కొడుకు కోడలు. ఇంట్లో హడావిడిగానే వున్నట్లుంటుంది. కానీ ప్రతిదానిలో ఏదో మొక్కుబడితనం - కోడలు సహవాసమో లేక ఆ దేశ ప్రభావమో కాని వరుణ్ ప్రవర్తనలో మార్పు కనబడుతోంది. అప్పటి ఆప్యాయత కరువైంది. కోడలైతే కొత్తపిల్ల. పైగా కలవారమ్మాయి. కొడుకుతో తనవితీర మాట్లాడాలంటే కూడా అవకాశం దొరకడం లేదు తల్లిదండ్రులిద్దరికీ. ఎప్పుడూ ఫ్రెండ్స్‌తో ఫోన్‌లో వుంటాడు. మిగతా టైం కొడుకు కోడలు షాపింగ్ సరిపోతుంది. కార్లో అంతా కలిసి బయటికెళ్ళినా వెనుక సీట్లో కూర్చున్న లక్ష్మి మాధవ్‌లకు డ్రైవింగ్ సీట్లో కూర్చున్న కొడుకుతో మాట్లాడే అవకాశం లేదు. కాస్త కల్పించుకుని మాట్లాడుదామన్నా అరుణ పడనీయడం లేదు. ఏదో అంటీ ముట్టనట్లు దూరపు చుట్టాల్లా చూస్తున్నారు కొడుకు, కోడలు. ''అమ్మా, అమ్మా'' అంటూ వెంటెంట తిరిగి కబుర్లు చెప్పే వరుణ్ హోదాకోసం పరితపిస్తున్నట్లనిపిస్తోంది.



## మంచు వర్షం

న్యూయార్క్ నగరంలో మల్లెపూలు పరుచుకున్నట్టు కనిపించే ఈ దృశ్యం కొంచెం అందంగానూ మరికొంచెం ఆహ్లాదంగానూ కనిపిస్తుంది. జూన్ మాసం మొదలైందంటే చాలు.. మంచు మల్లె పూలలా కురుస్తూ ఇళ్లను వాహనాలను ముంచేస్తుంటుంది. మంచులో మునిగిపోయిన వాహనాన్ని కనుక్కోవాలంటే కొంచెం ఇబ్బందిగానే వుంటుంది. చూసేందుకు అందంగా కనిపిస్తుందేమో గానీ ఈ సీజన్ వచ్చిందంటే చాలు వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతుంటారు. ఇళ్ళలోనూ అంతే. వాల్ హీటర్స్ లేకపోతే చాలు వాళ్ల ఇబ్బందులు వారికే ఎరుక.

అరుణ సరేసరి.

సెలవులయిపోయినాయి. ఉదయం 7 గంటలకే హడావిడిగా వెళ్ళిపోతారు కొడుకు, కోడలు. 'ఎలాగూ వున్నాం కదా!' అని వాళ్ళకు కావలసినవన్నీ అమర్చిపెడుతోంది లక్ష్మి తెల్లవారుజామున 5 గంటలకే లేచి. వంట, టిఫిన్, వాక్యూమ్ క్లీనింగ్, డిష్‌వాషర్‌లో గిన్నెలన్నీ అమర్చడం, వాషింగ్ మెషీన్ ఒకటేమిటి అన్నీ లక్ష్మికి అప్పగించింది అరుణ. బాగా అలసటగా వుంటోంది లక్ష్మికి. చేతిలోంచి పని అందుకునే పనిమనిషి గౌరి జ్ఞాపకం వచ్చింది లక్ష్మికి. గౌరిని పనిమనిషిలా కాక కుటుంబంలోని వ్యక్తిలాగా ఆదరించేవారు లక్ష్మి మాధవ్‌లు. ఆమె కష్టసుఖాలు అడిగి కావలసిన సహాయం చేసేవారు. ఒక్క పనీ చెయ్యనిచ్చేది కాదు గౌరి లక్ష్మిని. చకచక అన్ని పనులూ చేసి, కూరలు కూడా తరిగిపెట్టి వెళ్ళేది.

''గౌరి తమ పట్ల చూపే ఆప్యాయత కూడా చూపడం లేదు వీళ్ళు'' నిర్వేదంగా అనుకుంది లక్ష్మి.

ఆరోజు - మినప సున్ని చెయ్యమని అడిగాడు కొడుకు. పొంగిపోయింది తల్లి మనసు. మినప సున్ని అంటే వరుణ్‌కు చాలా ఇష్టం. ఎన్ని లడ్లు తినే

వాడో చిన్నప్పుడు. పనంతా ముగించుకుని మినపసున్ని చేసింది శ్రద్ధగా తన పిల్లల చిన్నప్పటిరోజులు గుర్తుకు తెచ్చుకుంటూ.

అంతలో కొడుకు, కోడలు వచ్చారు ఆఫీసు నుండి.

''హాయ్ మమ్మీ! ఎంత కమ్మటి వాసనొస్తోంది. మినపసున్ని చేశావా?'' అంటూ ఉత్సాహంగా అడిగాడు వరుణ్.

''అవునురా. నీవు చెయ్యమని అడిగావు కదా! ఫ్రెషప్ అయి రండి. ప్లేట్లలో పెట్టి ఇస్తాను''

ఏం లేదమ్మా. వచ్చే గెస్టులంతా హై సొసైటీ వాళ్ళు. మీకు వాళ్ళతో ఎట్లా మసులుకోవాలో అంతగా తెలియదు కదా? కాబట్టి పార్టీ పూర్తి అయ్యేవరకు ఈ రూములోనే కూర్చోండి ప్లీజ్. లేకుంటే అరుణ ఇబ్బంది పడ్తుంది

అంటూ నాలుగు ప్లేట్లు తీసింది లక్ష్మి.

తలా రెండు సున్నుండలు పెట్టి, ముందురోజు చేసిన కారప్పూస ప్లేట్లలో సర్దింది లక్ష్మి. మిగిలిన సున్నుండలను ఒక పెద్ద గిన్నెలో వేసి టేబులు మధ్యలో పెట్టింది. అందరికీ తలా ఒక ప్లేటు ఇచ్చి, తనూ ఒక ఉండను కాస్త టేస్ట్ చేసింది. ఇంతలో అరుణ అసహనంగా చూస్తూ, ''అత్తయ్యా ఇవన్నీ మీకు ఇండియాలో దొరుకుతాయి కదా! ఇక్కడ మాకు అవి అపురూపం. అందులో ఇండియన్ ఫుడ్ బాగా ఖరీదుగా వుంటుందిక్కడ. అక్కడ మీకు పిజ్జాలు చేసుకోవడానికి వీలుండదు కదా! ఓవెన్ లేదు మీ ఇంట్లో. ఇక్కడ మీరు అవి తినొచ్చు కదా! ఫ్రిజ్‌లో పీసెస్ పెట్టాను. మైక్రోవేవ్ చేసుకొని తినండి'' అనింది సీరియస్‌గా. మూడు రోజుల క్రిందట ఫ్రెండ్స్ వస్తామని ఫోన్ చేస్తే, 10 నిమిషాలలో పెద్ద పిజ్జా చేసింది అరుణ. అందరూ తిన్నంత తినగా బాగా మిగిలిపోయాయి పిజ్జా పీసులు. 'ఇప్పుడు తమిద్దరూ అవి వేడి చేసుకొని తినాలా?' నోట్లో వున్న మినపసున్ని చేదుగా అనిపించింది. స్వీట్ అంటే బాగా ఇష్టమున్న మాధవ్ అప్పటికే రెండు తినేశాడు. ఇవేవీ పట్టనట్టు వరుణ్ మినపసున్ని తింటూ టి.వి. చూస్తున్నాడు. అరుణ గబగబ తినేసి, గిన్నెలోని మిగతా వుండలన్నీ జిప్ లాక్ కవర్లలో సర్ది ఫ్రిజ్‌లో పెట్టేసింది. చివుక్కుమనిపించింది లక్ష్మికి.

ఆరోజు ఆదివారం. ''మమ్మీ ఈరోజు అరుణ బర్త్‌డే. ఈవెనింగ్ మనింట్లో వాళ్ళ ఆఫీసు వాళ్ళకు పార్టీ ఇస్తోంది. 'మన ఆంధ్ర ట్రెడిషనల్ వంటలు రుచి చూపిద్దాం సంథింగ్ స్పెషల్ లాగా' అంటోంది. తనకేమో పెద్దగా వంట రాదు. ఇండియాలో వాళ్ళింట్లో అంతా పనివాళ్ళేగా! నీవు చేస్తావామ్మా వంట. ఒక ముప్పయి మంది దాకా వస్తారు'' అన్నాడు వరుణ్. ఏమంటుంది తల్లి? అన్నీ – అన్నం, ఆకుకూర పప్పు, సాంబారు, టొమాటో రసం, అల్లం పచ్చడి, బొబ్బట్లు, పులిహోర, సేమ్యా పాయసం, పాపడ్ అన్నీ సాయంత్రం 5 గంటలకంతా రెడీ చేసింది. ఆమె కష్టం చూడలేక మాధవ్ కూడా సహాయం చేశాడు. కొడుకు, కోడలు మాత్రం మధ్యాహ్నం షాపింగ్‌కు వెళ్ళొచ్చారు. తరువాత ఏ ఫర్నిచర్ ఎలా అరేంజ్ చెయ్యాలో, ఎవరెవరిని ఎక్కడ కూర్చోబెట్టాలో, బర్త్‌డే పార్టీకై తాము కొన్న డ్రస్సుల్లో ఏది వేసుకోవాలో 'డిస్కస్' చేసుకున్నారు. తరువాత టిప్‌టాప్‌గా తయారయ్యారిద్దరూ. మాధవ్ లక్ష్మి కూడా కాస్త ఫ్రెషప్ అయ్యారు. డ్రస్ మార్చుకుందామని తమ రూంలోకెళ్ళారు. కప్ బోర్డు నుండి డ్రస్సులు తీసుకుంటున్నారు. ''మమ్మీ'' అంటూ వచ్చాడు వరుణ్. 'చిన్నమాట' – ప్రశ్నార్థకంగా చూసింది లక్ష్మి.

''ఏం లేదమ్మా. వచ్చే గెస్టులంతా హై సొసైటీ వాళ్ళు. మీకు వాళ్ళతో ఎట్లా మసులుకోవాలో అంతగా తెలియదు కదా? కాబట్టి పార్టీ పూర్తి అయ్యేవరకు ఈ రూములోనే కూర్చోండి ప్లీజ్. లేకుంటే అరుణ ఇబ్బంది పడ్తుంది'' అంటూ వచ్చినంత హడావిడిగా వెళ్ళిపోయాడు వరుణ్.

అవాక్కైపోయింది లక్ష్మి. దుఃఖం ముంచుకొని వచ్చింది. గిరి శిఖరంపై నుండి ఒక్కసారిగా కిందపడిపోయిన ఫీలింగ్. ఉదయం నుండి చేసిన చాకిరితో బాగా అలసటగా కూడా వుందేమో కుప్పకూలిపోయిందామె. మాధవ్ పరిస్థితి అట్లాగే వుంది. కానీ త్వరగా తేరుకున్నాడు. భార్యను మెల్లగా లేపి, నడిపించుకుని వెళ్ళి, ఆ గదిలోనే వున్న మంచంపై పడుకోబెట్టాడు. ఫ్రిజ్‌లోనుండి వాటర్ బాటిల్ తీసి తాగించాడు నెమ్మదిగా మెడక్రింద చెయ్యి ఆసరా చేసి కొద్దిగా లేపి కూర్చోబెట్టి. అంత చలిలోనూ గటగట బాటిల్ నీళ్లు తాగేసిందామె. కళ్ళు మూసుకుని పడుకుంది. మాధవ్ కూడా మంచంపై ఒక వైపు ఒరిగిపోయాడు. క్రమంగా గదిలోకి పార్టీ హోరు వినిపిస్తోంది హాల్లోంచి. కిటికీ దగ్గరగా వెళ్ళి నిల్చున్నాడు మాధవ్. లైట్ల వెలుగులో ఎప్పటిలా పచ్చిక బయళ్ళు, పూలమొక్కలు, ఆపై పెద్దపెద్ద చెట్లు – అతని దృష్టి ఆ చెట్లపై పడింది. ఆకులన్నీ రాల్చేశాయేమో మోడుబారి వున్నాయి తమ లాగే... ఒక నిర్ణయానికి వచ్చాడు మాధవ్. తమ టికెట్స్ ప్రీపోన్ చేయించాడు. ఇండియా వచ్చి తమ ఇల్లు చేరారిద్దరూ. వారం రోజులు గడిచాయి. తమ లోకం నుంచి బయటపడి చుట్టూ ప్రపంచం లోకి చూశారిద్దరూ. తమ తమ కెరియర్స్‌పైనే దృష్టి నిలిపిన తమ ఫ్రెండ్స్ అందరూ తమకంటే ఎంతో ఉన్నత స్థితిలో వున్నారు. తమిద్దరు మాత్రం శిఖరాగ్రానికి బరువులు మోసిన కూలీలు మాత్రమే. శూన్య హృదయాలతో దిగిరాక తప్పలేదు. 'మీస్థానమదే సుమా' అంటూ గుర్తుచేశారు కొడుకు, కోడలు.

ఆరోజు సాయంత్రం లక్ష్మి తన ఫ్రెండ్ సుమిత్ర ఇంటికి వెళ్ళింది. 'కొడుకు దగ్గర కొన్ని నెలలైనా వుంటామని' అమెరికా వెళ్ళి, నెలలోపే తిరిగి వచ్చిన లక్ష్మిని చూసి ఆశ్చర్యపోయింది సుమిత్ర. విశదంగా అంతా చెప్పింది లక్ష్మి సహృదయురాలైన సుమిత్రతో. ''లక్ష్మీ నేను పనిచేసే స్కూల్ ప్రిన్సిపాల్ చనిపోయింది. వాళ్ళు స్కూలు అమ్ముతున్నారట. నీవు తీసుకోవచ్చు కదా. టీచింగ్‌లో నీకు మంచి అనుభవం వుంది కదా! ఆర్ యు ఎ కేపబుల్ పర్సన్ టు రన్ దట్ స్కూల్'' అంది.

''అది సాధ్యమేనంటావా?'' సందేహంగా అడిగింది లక్ష్మి.

''నీవు తలచుకుంటే సాధించలేనిది ఏముంది లక్ష్మీ. మాధవ్‌గారి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వున్నాయి కదా! కొంత బ్యాంక్ లోను కూడా తీసుకుంటే సరిపోతుంది'' ఎంకరేజ్ చేస్తూ అంది సుమిత్ర.

''చాలా థాంక్స్ సుమిత్రా నీ ప్రోత్సాహానికి. మాధవ్‌తో కలిసి ఆలోచిస్తాను. వస్తాం మరి'' అంటూ ఇంటికి వెళ్ళింది లక్ష్మి.

మాధవ్‌తో సుమిత్ర చెప్పిన విషయాలన్నీ చెప్పింది. ''ఇది మంచి అవకాశం లక్ష్మి మనకు. నా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు బ్యాంక్ లోన్ కలిపి మనము ఆ స్కూల్ కొనేద్దాం. నీకు సహాయంగా సుమిత్ర వుంటుంది. నేనూ ఖాళీగానే వున్నాను కదా. స్కూల్‌కు అవసరమయ్యే బయటి పనులన్నీ చూసుకుంటాను'' అన్నాడు మాధవ్ ఉత్సాహంగా.

''ఇది అయ్యే పనేనా?'' లక్ష్మి ఆలోచిస్తూంది.

మాధవ్ పట్టుదల వల్ల అన్నీ సాధ్యమయ్యాయి మూడు నెలల్లో. స్కూల్ కొనడం, లక్ష్మి ప్రిన్సిపాల్ కావడం, మాధవ్ డైరెక్టరవడం – అన్నీ కలలో లాగా జరిగిపోయాయి. టీచర్‌గా మంచి అనుభవమున్న లక్ష్మి స్కూల్లో చాలా అడ్మిషన్స్ అవుతున్నాయి. టీచింగ్‌లో మంచి అనుభవమున్న తన ఫ్రెండ్స్‌ను కొందరిని టీచర్స్‌గా వేసుకుంది లక్ష్మి. 'డైరెక్టర్' హోదా మాధవ్‌లో ఆత్మస్థైర్యాన్ని, డిగ్నిటీని తీసుకొని వచ్చింది. సుమిత్రను అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌గా వేసుకుంది లక్ష్మి. ఆమె తమ శ్రేయోభిలాషి కదా! తమ చుట్టూ ప్రపంచమంతా పచ్చగా కనబడుతోంది వారికి. మనసంతా సంతోషంగా మారిపోయింది ఇద్దరికీ. ఒకప్పుడు మోడుబారిన చెట్లన్నీ నిండా ఆకులతో లక్ష్మీమాధవుల లాగానే కళకళలాడుతున్నాయి. సూత్రధారి అయిన సుమిత్ర సంతోషానికి హద్దే లేకపోయింది. ★